31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు : 8

## ధర్మారం మండలంలో మంత్రి అడ్లూరి ఎన్నికల ప్రచారం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 11 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం ఖిలావ నపర్తి, దొంగతుర్తి, పైడిచింతల పల్లి, కానంపల్లి ,నర్సింహుల పల్లె గ్రామాల్లోగురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి పంచాయతీ ఎన్నికల సందర్భం గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. మహిళలకు ఉచితబస్సు, 500,రూ,లకే గ్యాస్ సిలిండర్, రైతుబంధు,రైతు భీమా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ది పొందుతుందని తెలిపారు. ధర్మారం మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కట్టుబడి ఉన్నా మని, అందుకోసం అధికార పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు ప్రజలు పాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ ముగిసే వరకు

## విజయోత్సవ ర్యాలీలు నిషేధం



- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నామన్నారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని మొదటి విడత ఎన్నికల ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు,డీజేలు వంటి కార్యక్రమాలు 2లో

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

- పార్టీలో అందరికీ ప్రాధాన్యత
- స్థానిక సంస్థల విజయం కోసం కృషి చేయాలి
- మంత్రి అడ్లూరి సమక్షంలో కాంగ్రెస్ భారీ చేరికలు



**చురకలు ప్రతినిధి, ధర్మపురి, డిసెంబర్ 11:** కాంగ్రెస్ పార్టీలో అందరికీ ప్రాధాన్యత ఉంటుందని కొత్త పాత అనే తేడా లేకుండా అందరికీ ప్రాధాన్యతనిస్తూ ఒక నియోజకవర్గ పెద్దగా అన్ని గ్రామాల కార్యకర్తలను కాపాడుకుంటానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కార్యకర్తలకు అభయం ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలో పేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ధర్మపురి మండలానికి చెందిన మండల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడితో పాటు పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి అడ్లూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని దమ్మన్న పేట, రాజారం, నక్కల పేట గ్రామం నుంచి సుమారు వందకు పైగా పార్టీలో చేరారు. మండలానికి చెందిన నాయకుడు మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపీ పీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌళ్ల భీమయ్య, జైన సహకార సంఘం అధ్యక్షుడు సౌళ్ల నరేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్ పాటు మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక విజన్ ఉన్న నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, ముందు చూపుతో 2047లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఆయన బాటలో కాంగ్రెస్ మంత్రులు పనిచేస్తున్నారన్నారు. రాబోయే పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే పనులు చేపట్టామని, గోదావరి తీర ప్రాంతంలో ఉన్న అన్ని ఆలయాలను



2లో

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వివిధ గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ పరిశీలన



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రామడుగు మండలం వెదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని, కొత్తపల్లి మండలం బద్దిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత 2లో

## జిల్లాలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

- తొలి విడతలో 77.68 శాతం పోలింగ్ నమోదు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 11 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 77.68శాతం నమోదైంది. భీమారం,ఇబ్రహీంపట్నం, కథలాపూర్,కోరుట్ల, మల్లాపూర్, మేడిపెల్లి, మెట్ పెల్లి మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.7 మండలాల్లో కలిపి మొత్తంఓట్లు 2,18,194 ఉండగా 1,69,846 ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.68 శాతం పోలింగ్ నమోదైంది. భీమారం మండలంలో మొత్తం ఓటర్లు 17,577 మంది ఉండగా, 13,476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.67 శాతం పోలింగ్ నమోదైంది.ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం ఓటర్లు 30,465 మంది ఉండగా, 23,802 మంది ఓటు హక్కు వినియోగించుకోగా,78.13శాతం పోలింగ్ నమోదైంది.కథలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 37,516 మంది ఉండగా,28,042 మంది ఓటు హక్కు వినియోగించుకోగా74.75 శాతం పోలింగ్ నమోదైంది.కోరుట్ల మండలంలో మొత్తం ఓటర్లు 31,243 మంది ఉండగా,24,617 మంది ఓటు హక్కు వినియోగించుకోగా78.79 శాతం పోలింగ్ నమోదైంది,మల్లాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 41,103 మంది ఉండగా,32,913 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 80.07 శాతం పోలింగ్ నమోదైంది.మేడిపెల్లి మండలంలో ఓటర్లు 24,251 మంది ఉండగా,18,777మంది ఓటుహక్కు వినియోగించుకోగా 77.43శాతం పోలింగ్ నమోదైంది.మెట్పల్లి మండలంలో ఓటర్లు36,039ఉండగా, 27,859 మంది ఓటు హక్కు వినియోగించుకోగా77.3శాతంపోలింగ్ నమోదైంది.

## 89 మంది ఎన్నికల సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 11 :** రెండవ సాధారణ ఎన్నికలు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు కేటాయించగా 89 మంది ఎన్నికల సిబ్బంది హాజరు కానందున షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం



**మొదటి పేజీ తరువాయి...**నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎంపిసి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలనినియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అని అన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ



**మొదటి పేజీ తరువాయి...**ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ అక్కడి ఎన్నికల అధికారులను ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



**మొదటి పేజీ తరువాయి...**అభివృద్ధి చేసి పుష్కరాలకు సౌకర్యం కల్పించినట్లు మంత్రి తెలిపారు. నేడు చేరిన నాయకులు గతంలో ఎన్నో సలహాలు అందించారని, నేడు ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సలహాలిచ్చి ప్రభుత్వాన్ని నడిపించే అందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గ పెద్దగా ఒక పెద్ద అన్నగా కుటుంబ పెద్దగా అందర్నీ కాపాడుకుంటానని కొత్త వారు చేరారని పాతవారు ఎవరు ఇబ్బంది పడకూడదని అందరికీ సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, పట్టణ అధ్యక్షులు నరేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు సినిమా విలక్షణ నటుడు నూతన్ ప్రసాద్

### -డిసెంబర్ 12.. నూతన్ ప్రసాద్ జయంతి

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్, 9440595494**

నూతన్ ప్రసాద్ అనే పేరు తెలుగులో నటనకు నిలువుటద్దంగా, ప్రతిభకు ప్రతీకగా స్ఫూర్తినిచ్చే పేరు.తెలుగు సినీ రంగంలో అనేక మంది ప్రతిభావంతుల మధ్య తనదైన ముద్ర వేసుకున్న నూతన్ ప్రసాద్, 'నూటొక్క జిల్లాల అందగాడు'గా ప్రసిద్ధి చెందారు.హాస్యనటుడిగా, ప్రతినాయకుడిగా తన నటన ద్వారా ప్రేక్షకులను అలరించిన ఈ ప్రతిభా వంతుడు, 1970-80 దశాబ్దాలలో తెలుగు సినీ ప్రపంచంలో వెలుగొందారు.1945 డిసెంబర్ 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో తడినాథ వరప్రసాద్‌గా జన్మించారు.చిన్నతనం నుంచే నాటకాలపై ఆసక్తి చూపిన నూతన్ ప్రసాద్,తన కళాజీవితాన్ని రంగస్థల నాటకాలతో ప్రారంభించారు. ఈ నాటకాల ద్వారా ఆయనకు మంచి అనుభవం రాగా,అది సినిమాల్లోకి



అడుగుపెట్టడానికి దారితీసింది.

**సినిమా రంగ ప్రవేశం**

1973లో ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశారు.ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాల రావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది.నూతన్ ప్రసాద్ 1981లో వచ్చిన రాధాకళ్యాణం సినిమాలో ప్రతినాయకుడిగా చేసినపాత్ర తెలుగు వారికి చిరస్మరణీయమైంది.ఆ పాత్రలో ఆయన డైలాగ్ డెలివరీ,నటనా నైపుణ్యం ప్రేక్షకులనుఎంతగానో ఆకట్టుకున్నాయి.

**విభిన్న నటన**

నూతన్ ప్రసాద్ ప్రతినాయక పాత్రలతో పాటు హాస్య పాత్రల్లో కూడా తన ప్రతిభను చాటుకున్నారు.ఆయనకు ప్రత్యేకమైన శైలి,సంభాషణల ఉచ్చారణలో అనుసరించిన భిన్నత, ప్రేక్షకుల గుండెల్లో ఆయనను చిర స్థాయిగా నిలిపాయి.ప్రత్యేకంగా ఆయన "నేను నూటికి నూరుపాళ్లూ నిజం చెబుతాను" వంటి డైలాగ్‌లు తెలుగు ప్రేక్షకుల నోట వెంటాడేలా చేశాయి. భాను ప్రకాష్ స్థాపించిన 'కళారాధన' సంస్థ తరపున ప్రదర్శించిన 'వలయం',' గాలివాన', 'కెరటాలు' వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యారు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించారు.

**సినిమా రంగంలో విశేషాలు**

నూతన్ ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించి ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు. ఆయన ప్రతిభకు మించిపోయే పాత్రలు: ప్రతినాయక పాత్రలలో..రాధా కళ్యాణం,రాక్షసుడు,చక్రవర్తి హాస్య పాత్రలలో..రెండిళ్లు,మైకేల్ మదన కామరాజు,ఆహా నా పెళ్లంట,సహజ నటన:ఆయన నటనలో సహజత్వం, పాత్రలకు జీవం పోశిన విధానం, హాస్యానికి సంబంధించిన టైమింగ్ అద్భుతంగా ఉండేవి.

**వ్యక్తిగత జీవితం**

నూతన్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అభిమాని.ఆయన అనేక సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొన్నారు.రవీంద్ర భారతికి ఇన్‌చార్జ్‌గా పని చేసిన సందర్భంలో ఆయన కళాకారుల కోసం అనేక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించారు.

**మరణం**

2011 మార్చి 30న నూతన్ ప్రసాద్ అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ ఓ గొప్ప నటుడిని కోల్పోయింది. ఆయన సినిమా ద్వారా మనకు అందించిన అనేక అద్భుతమైన పాత్రలు ,డైలాగ్‌లు,నటన ఎప్పటికీ తెలుగు సినీ ప్రియుల మనసుల్లో నిలిచిపోతాయి.నూతన్ ప్రసాద్ నటనలో ఉన్న ప్రత్యేకత,వైవిధ్యమైన శైలి ఆయనను ఒక చిరస్మరణీయ నటుడిగా నిలిపాయి.హాస్యం,ప్రతినాయకత్వం, సహజత్వం అన్నింటినీ కలిపి తెలుగు సినిమా రంగానికి అందించిన ఈ విలక్షణ నటుడు చిరకాలం గుర్తిండి పోతారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్... సూపర్ హిట్

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్....9440595494**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ఆర్థిక ప్రపంచం ముందుకు తెచ్చిన మహత్తర ఘట్టంగా నిలిచింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో భరత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన ఈ మహా సమ్మేళనం తెలంగాణ ఆర్థిక భవిష్యత్తుకు కొత్త దిశా నిర్దేశం చేసిన ఆవిష్కరణ వేదికగా అభివర్ణించబడింది. పెట్టుబడి దారులు, గ్లోబల్ సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, వందలాది సి ఇ లు, సాంకేతిక నిపుణులు, దౌత్య ప్రతినిధులు కలిసి రెండు రోజులపాటు తెలంగాణ అభివృద్ధి దిశలను విశ్లేషించి, సహకారం, పెట్టుబడి, భాగస్వామ్యాలపై నిర్ణయాలు తీసుకున్నారు. రెండు రోజుల సమయంలో మొదటి రోజు 3,97,500 కోట్లకు, రెండో రోజున 1,77,500 కోట్లకు కేంద్ర పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు వార్తలు సూచిస్తున్నాయి.ఈ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి ఒప్పందాలు సుమారు రూ.5.75 లక్షల కోట్లకు చేరుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రం కొత్త పారిశ్రామిక యుగ ప్రవేశాన్ని ప్రపంచానికి తెలియజేసింది. ఈ పెట్టుబడులు డేటా సెంటర్లు, కృత్రిమ మేధ, ఫార్మా ఉత్పత్తి, ఎలక్ట్రానిక్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, హెల్త్-టెక్, తయారీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్



రంగాలకు విస్తరించడం ప్రత్యేక విశేషం. ముఖ్యంగా అతి పెద్ద డేటా సెంటర్ ప్రాజెక్టుకు సుమారు 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రకటించ బడటం రాష్ట్రం డిజిటల్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదనే సంకేతం ఇచ్చింది. 44 దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనడం తెలంగాణ గ్లోబల్ దృష్టిలో ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, అనేక అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు తమ సహకారం, సాంకేతిక మద్దతు, విధాన సూచనలు అందించేందుకు ముందుకు రావడం తెలంగాణ అభివృద్ధి ప్రయాణానికి అంతర్జాతీయ ధృవీకరణ లాంటిదిగా నిలిచింది. ఈ సమావేశంలో విడుదల చేసిన "Telangana Rising 2047" దూరదృష్టి పత్రం రాష్ట్రాన్ని 2047 నాటికిరాష్ట్రంలో 2047 నాటికి USD 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా మారాలన్న లక్ష్యంతో...ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ప్రతిపాదిస్తోంది.అలాగే అనేక రంగాల్లో సమగ్ర ప్రణాళికను సమర్పించింది.ఈ విజన్‌లో సామాన్య ప్రజల జీవిత ప్రమాణాలను పెంచే సంక్షేమాభివృద్ధి, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, గ్రామ-పట్టణ సమగ్ర వృద్ధి...సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు సులభ రుణాలు అందించే డేటా బ్యూరో వ్యవస్థ, భారీ డిజిటల్ మౌలిక వసతుల వంటి కీలక అంశాలు ఉన్నాయి.రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అవసరమైన నిపుణుల తయారీ, ఆరోగ్య-విద్య రంగాల్లో నాణ్యతపెంపు వంటి అంశాలు ఇందులో ప్రధాన ప్రాధాన్యం పొందాయి. సమ్మిట్ ముగింపు వేళ నిర్వహించిన 3,000 డ్రోన్ల లేజర్ షో ప్రపంచ దృష్టిని ఆకర్షించి గిన్నిస్ రికార్డు నమోదు చేయడం తెలంగాణ ప్రపంచ వేదికపై తన సత్తా ప్రదర్శనగా నిలిచింది.Telangana is Rising. Come Join the Rise అని ఆకాశాన్ని అలంకరించిన సందేశం ఈ సమ్మిట్ ఆత్మను ప్రతిబింబించింది.ఈ పెట్టుబడుల వల్ల రాష్ట్రంలో ప్రత్యక్ష-పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలు సృష్టించే అవకాశముంది. డేటా సెంటర్, శక్తి, ఫార్మా, తయారీ రంగాల విస్తరణ వల్ల స్థానిక యువతకు భారీ ఉపాధి అవకాశాలు లభిస్తాయి.MSME రంగం కోసం రూపొందిస్తున్న క్రెడిట్ యాక్సెస్ విధానాలు చిన్న-చిన్న వ్యాపారాల ఆర్థిక శక్తిని పెంచుతాయి.పట్టణ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం,రోడ్లు,విద్యుత్,నీటి వసతుల విస్తరణతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. అయితే ఈ భారీ పెట్టుబడుల అమలులో భూమి వినియోగం, పర్యావరణ రక్షణ, నీటి సామర్థ్యం, స్థానిక ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలు కీలకం.పెట్టుబడులు ప్రకటించడమే కాకుండా అవి సమయానికి అమలు కావడం, ప్రాజెక్టులు ప్రారంభం కావడం, ఉద్యోగాలు సృష్టించబడడం ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా ఉంటుంది. ఉపయోగకర సమాజాభివృద్ధికి ఈ పెట్టుబడులు నిజమైన ఫలితాలు ఇవ్వాలంటే స్పష్టమైన కాలపట్టికలు,పారదర్శక విధానాలు, పర్యవేక్షణ వ్యవస్థలు అవసరం. మొత్తం మీద తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక శిల్పాన్ని నిర్మించే అత్యంత ప్రాముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ప్రపంచ దేశాల దృష్టిని తెలంగాణపై నిలిపి రాష్ట్రాన్ని పెట్టు బడుల కేంద్రంగా మార్చే శక్తివంతమైన పునాది వేసింది .ప్రకటనలు, ఒప్పందాలు, దూరదృష్టి ఇవి కలిసి తెలంగాణను నిజంగా రైజింగ్ రాష్ట్రంగా తీర్చిదిద్దే మార్గాన్ని స్పష్టతతో చూపించాయి.ఈ అవకాశాన్ని సుస్పష్టమైన అమలుతో, పారదర్శకతతో, సమగ్ర అభివృద్ధితో నిజమైన పురోగతిగా మారుస్తేనే తెలంగాణ 2047 విజన్ పరిపుష్టమవుతుంది.

# దుబాయి నుంచి కోమా పేషెంట్‌ను తెప్పించండి

**-దుబాయిలో కోమాలో జగిత్యాల జిల్లావాసి**
**-స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై విభాగం**
**-నిమ్స్‌లో వైద్య చికిత్సకు జి. చిన్నారెడ్డి హామీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 11 :**
దుబాయిలో కోమాలో ఉన్న తన భర్త ఆరెల్లి గంగరాజంను ఇండియాకు తెప్పించాలని జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్లో సీఎం ప్రవాసీ ప్రజావాణిలో సీఎం రేవంత్రెడ్డికి వినతిపత్రం అందించారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో అకస్మాతుగా అపస్మారక స్థితిలోకి జారిన గంగరాజం (64) నవంబర్ 12 నుంచి దుబాయి అల్-గెసిస్ లోని ఆస్టర్ హాస్పిటల్ లో కోమాలో ఉన్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్‌తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో, పేషెంట్ కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి.చిన్నారెడ్డిని కలిశారు. పేషేంట్ దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిమ్స్ హాస్పిటల్లో వైద్యం అందించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. పేషేంట్ గంగరాజం కుమారుడు జలంధర్, దుబాయిలోనే ఉండటం వలన దగ్గరుండి సపర్యలు చేస్తున్నారు. దుబాయిలోని తెలంగాణ సామాజిక సేవకులు రవి డేవిడ్ ఇండియన్ కాన్సులేట్, కంపెనీ యాజమాన్యం, హాస్పిటల్ తో సమన్వయం చేస్తున్నాడు.

# మద్యం మత్తులో బ్యాలెట్ పేపరు నమిలేశాడు

**-జగిత్యాల జిల్లాలో ఘటన**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. ఓటు వేయడానికి వచ్చిన వెంకట్ అనే ఓటర్ మద్యం మత్తులో బ్యాలెట్ పేపర్లను నోటితో నమిలి ఉమ్మివేశాడు. ఇది గమనించిన ఎన్నికల సిబ్బంది జరిగిన విషయాన్ని పోలీసు సిబ్బంది తెలుపగా, పోలీసులు వెంకట్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

**టాస్ నెగ్గిన వార్డు మెంబర్.**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని చిన్నమెట్పల్లి గ్రామంలో టాస్‌తో వార్డు మెంబర్ విజయం సాధించాడు. గ్రామంలోని 4వ వార్డులో ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు పోలయ్యాయి. అయితే ఎన్నికల అధికారులు టాస్ వేసి వెలముల



తిరుపతి వార్డు మెంబర్ ఎన్నికైనట్లు ప్రకటించారు.

**ఓటేసిన శతాధిక వృద్ధుడు...**
గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రంలో శతాధిక వృద్ధుడు ఓటేశారు. ఇబ్రహీంపట్నంకు చెందిన కంతిలాడే లింగన్న (105)అనే వృద్ధుడు ఓటేసి ప్రజాస్వామ్యంపై తనకు ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు.

**తల్లిపై నెగ్గిన కూతురు....**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం



లోని తిమ్మయ్యపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తిమ్మయ్యపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి తల్లి కూతుళ్లు బరిలో నిలువగా, తల్లి గంగవ్వపై కూతురు పల్లెపు సుమ 91 ఓట్లు తేడా గ్రామ సర్పంచ్ విజయం సాధించింది.

# ప్రశాంతంగా తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు





**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పర్యవేక్షణ**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న 05 మండలాల్లోని కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్ధంపూర్, చెర్లబూత్కూర్, దుబ్బపల్లి, చామనపల్లి, ఫకీర్ పేట్, జూబ్లీ, నగునూరు పలు పోలింగ్ కేంద్రాలను ఈరోజు సందర్శిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది పనితీరును, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులకు, సిబ్బందికి సీపీ సూచించారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలను తీసుకోవడం, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పర్యవేక్షించడంలో కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిమగ్నమై ఉందని సీపీ ఈ సందర్భంగా తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓల సేవలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** స్థానికఎన్నికలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోనిగోదర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండీ, కోమటికోండపుర్, వర్షకోండ,డబ్బ,ఎర్రపూర్, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని పోలింగ్ కేంద్రల వద్ద బుత్ లేవల్ అదికారులు ఓటర్లలకు సేవలుఅందించారు. ఈమేరకు ఓటరులకు పోల్ చిట్టిలు అందించి వారి బుత్ లను చుపిస్తు సహాయక చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో బియల్ ఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది సేవలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** స్థానిక ఎన్నికలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోనిగోదర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండ, యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండీ, కోమటికోండపుర్,వర్షకోండ,డబ్బ,ఎర్రపూర్, ఇబ్రహింపట్నం,అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని పోలింగ్ కేంద్రల వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆశా కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ ప్యాకెట్లు తదితర మందులను అందుబాటులో ఉంచుకొని ఓటర్లకు ఇక్కట్లు కలగకుండా ఉండేందుకు మందులు పంపిణీ చేస్తూ సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి ,ప్రమోద్ కుమార్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి,ఫార్మసీ నిల్వ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లవకుమార్,డిపిఓ రవీందర్,సిహెచ్ఓ శ్రీధర్,డా.మౌనిక,ఏఎన్ఎంలు లావణ్య విజయలక్ష్మి ,ఆశా కార్యకర్తలు సరస్వతి స్వప్న నర్మద జ్యోతి పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పెంపును 9వ షెడ్యూల్లో చేర్చాలి

**-బిసి రిజర్వేషన్లు కేవలం ఎన్నికలకే పరిమితం కాదు**
**బలహీనవర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 11 :** తెలంగాణలో బిసి రిజర్వేషన్ల పెంపును 9వ షెడ్యుల్లో చేర్చాలని, బిసి రిజర్వేషన్లు కేవలం ఎన్నికలకే పరిమి తం కాదని, బలహీనవర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు అన్ని రాజకీయ పార్టీల తమ తను అభిప్రాయాలను తెలుపాయని, ఎవరు కూడా బిసి రిజర్వేషన్ల పెంపుకు వ్యతిరేకం కాదని పేర్కొన్నారన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బిసి రిజర్వేషన్ల పెంపు అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తి రిజర్వేషన్ల పెంపుకు కృషి చేయాలని బిసి సంఘ నాయకులు, రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్యకు సూచించారు. బిసిల హక్కుల సాధనకు ఆర్.కృష్ణయ్య అనేక పోరాటలు చేశారని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను సమన్వయపరుస్తూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసే ముందు బిసి రిజర్వేషన్ల అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో రిజర్వేషన్ల పెంపును 9వ షెడ్యుల్లో చేర్చితే బిసి రిజర్వేషన్లు అమలు అవుతాయన్నారు.

# ఇబ్రహింపట్నం మండల సర్పంచులు వీరే
















**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామా ల్లో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలం లో 78. 13 శాంతం ఓటీంగ్ జరిగింది. కాగా మండలంలోని గోదుర్ సర్పంచ్ గా బండి రాజేష్, తిమ్మాపూర్ తండ సర్పంచ్గా మెగావత్ లత,యామపూర్ సర్పంచ్ గా కనుక నాగేష్ (ఎకగివం), ఫకిర్ కోండపూర్ సర్పంచ్ గా తోట రమేష్, బర్దిపూర్ సర్పంచ్ గా సంఘం అమృత, ములరాంపూర్ సర్పంచ్ గా కానుగంటీ లాస్య (ఎకగివం), ఎర్దండి సర్పంచ్ గా కల్లెడ గంగాధర్ , కోమటికోండపూర్ సర్పంచ్ గా కోప్పెల పద్మజ, డబ్బా సర్పంచ్ గా పుప్పాల లక్ష్మీ, ఎర్రపూర్ సర్పంచ్ గా తోగరి రచణ, అమ్మకపెట్ సర్పంచ్ గా కాశిరెడ్డి బస్కర్ రెడ్డి,కేశాపూర్ సర్పంచ్ గా భోనగిరి స్వాతి,కోజన్ కోత్తుర్ సర్పంచ్ గా చల్ల రక్షిత,వేములకుర్తి సర్పంచ్ గా తరి రామనుజం లు విజయం సాధించారు. ఇబ్రహింపట్నం, తిమ్మపుర్, వర్షకోండ ఫలితాలు రావల్సి ఉంది.గెలుపోందిన వారికి రిటర్నింగ్ అదికారులు నియమకపత్రలు అందచేశారు. గ్రామలలో విజయెత్సవ రాలిలు జరిగాయి.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



**చురకలు విలేకరి,బీర్పూర్, డిసెంబర్ 11 :** బీర్పూర్ మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో గురువారం రూ.28,512 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారు లు తెలిసిన వివరాల ప్రకారం గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ ఎలక్ట్రిక్ స్కూటీని తనిఖీ చేయగా రూ.28,512 విలువ గల మద్యం బాటిళ్లను పట్టుకున్నామని,నిందితులపై చర్యలు తీసుకోవడా నికి బీర్పూర్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్టి టీం ఇన్చార్జి ఆర్ఐ శ్రీనివాస్, జిపివో సుధాకర్,కానిస్టేబుల్ శేఖర్ తదితరులున్నారు.

## అద్దె చెల్లించని వాటర్ ప్లాంట్కు తాళం

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 11 :** ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న డాక్టర్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు అద్దె చెల్లింపు చేయక పోవడం తో తాళం వేసినట్లు మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు తెలిపారు.2011లో నిర్మించిన డాక్టర్ వాటర్ ప్లాంట్ ఇంచార్జ్ సుకుమార్ 2011 సంవత్సరం నుండి పురపాలక సంఘానికి ఎలాంటి అద్దె చెల్లించడం లేదని తెలిపారు. వాటర్ ప్లాంట్ అద్దె చెల్లించడం లేదని ధర్మపురి పురసాలక సంఘం కమిషనర్ దృష్టికి రాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కర్నే గంగాధర్ తండ్రి సత్తయ్యను అద్దె చెల్లించమని వాళ్ళ యజమానికి తెలుపమని చెప్పగా నెల రోజులు గడిచిన ఎటువంటి స్పందన లేకపోగా నిర్లక్ష్యం వహించగా, పురపాలక సంఘానికి రావలసిన ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పురపాలక సంఘ అధికారులతో డాక్టర్ వాటర్ ప్లాంట్ ను మూసివేసినట్లు తెలిపారు.ఈ చర్యలో ఎటువంటి రాజకీయ ఒత్తిడిలు కాని, ఎటువంటి పక్షపాతాలు కాని లేవని, పురపాలక సంఘ పరిధిలో పనిచేసే అన్ని వాణిజ్య, సేవా, వ్యాపార సంస్థలు అద్దె, పన్నులు, ఫీజులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయానికి చెల్లించాలని నిబంధనలు పాటించాలని కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు కోరారు.

## కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 11 :** బ్రతుకు దెరువు కోసం కొండగట్టుకు వచ్చి చిన్న దుకాణాల్లో బొమ్మలు, గాజులు, పిల్లలకు ఆట వస్తువులు అమ్మి జీవనోపాది పోందుతున్న కుటుంబాలు కొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన వారికి మెము సైతం ఉన్నామంటు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు,మరియు అనుబంధ హెూల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు,లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆద్వర్యంలో కట్టుబట్టలతో నిరాశ్రులైన 8 కుటుంబాలతో పాటు మరియు మిగతా 15 కుటుంబాలకు కూడా లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరఫున వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు.దాదాపు 8 కుటుంబాలకు ఆ దుప్పట్లు ,రగ్గులు,బెడ్ షీట్స్ కీ"శే"చెవుల రాజలింగయ్య పటేల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సబ్యులు అందించారు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం ద్వారా భారత్ క్లాత్ సారి సెంటర్ కటుకం అమర్నాథ్ గారు ఆ కుటుంబాలకు 23 చీరేలు అందజేసారు.ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్, గౌరవ అద్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, ములస్తం మల్లికార్జున్, కోట శ్రీనివాస్, మరియు ప్రదాన కార్యదర్శి ఊటూరి శ్రీదర్,కోశాధికారి నీలి వేణుమాధవ్,సహాయకార్యదర్శి అజీజ్ నూరి,ఉపాద్యక్షులు కైలాష్ పతి,v ప్రకాష్, కొక్కుల రమేష్,కాంధేశ్ శ్రీనివాస్, బి శ్రీనివాస్ ,దీటి లక్ష్మణ్, అశోక్,నాంపెల్లి మల్లన్న మార్వాడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అంటే గ్రామ సేవకుడు

రాష్ట్రంలో ఈ 11, 14, 17 తేదీలలో మూడు విడతలుగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు మన ముందొక ప్రాథమిక ప్రశ్నను నిలుపుతున్నాయి. మనకు కావలసిన సర్పంచ్ ఎటువంటి వాడు? మాటలతో ఆకట్టుకుని,ఉత్తుత్తి అభివృద్ధి హామీలతో సరిపెట్టే నాయకుడా! లేక ప్రజల నమ్మకాన్ని నిజాయితీతో గెలుచుకుని ఆ గ్రామాన్ని అభివృద్ధి దిశగానే నడిపించే సమర్థుడా ? ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోబడి వేసే ఓటు ప్రజాస్వామ్యానికి ఉపకరించదు. రేపటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, స్పష్టమైన ఆలోచనతో మనం తీసుకునే నిర్ణయమే గ్రామ భవిష్యత్తును నిర్దేశిస్తుంది. ఈ విషయం ప్రతి ఓటరు మనస్సులోనూ బలంగా నిలవాల్సిన అవసరం ఉంది.తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు గ్రామాలలో రాజకీయ వేడిని రగిలించాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలంటే కేవలం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలే కాదు. తాగునీరు, పారి శుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య సేవలు, రైతు సమస్యలు, మహిళా భద్రత, దళితులు, బలహీన వర్గాల గౌరవం ముఖ్యంగా కోతుల సమస్య. ఇవన్నీ ప్రత్యక్షంగా ప్రభావి తమయ్యే రాజకీయ ప్రక్రియ ఇది. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కంటే పంచాయతీ ఎన్నికలు సామాన్య ప్రజల జీవితా లకు మరింత సమీపంగా ఉంటాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామ పాలనకు పెద్దపీట వేసినట్టు అధికారికంగా చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి గ్రామానికి గ్రామానికి భిన్నంగా కనిపిస్తోంది. కొన్నిచోట్ల పంచాయతీలు కాస్తంత అభివృద్ధి కేంద్రాలుగా మారితే, మరికొన్ని చోట్ల రాజకీయ వర్గాల మధ్య పోరాటాలకు వేదికలుగా మారాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ ఎన్నికలు ప్రగల్భాలకు కాకుండా, పనితీరుకు పట్టంకట్టే కీలక అవకాశాన్ని ప్రజలకు కల్పిస్తున్నాయి.హక్కులను అనుగ్రహాలు గా చూపించే ధోరణి గ్రామీణ రాజకీయాలలో డబ్బు, కులం,




బంధుత్వం, పార్టీ ప్రభావం చాలా బలంగా పని చేస్తాయన్నది వాస్తవం. కానీ,అదే సమయంలో గ్రామ సమస్యలు పరిష్కరించగలిగిన నాయకులు, నిజాయితీగా నిధులు వినియోగించిన పంచాయతీలు కూడా ఉంటాయి. అటువంటి ఉదాహరణలుగనక ఉంటే ఈ ఎన్నికలలో అవి మార్గదర్శకంగా నిలవాలి.

**నిజానికి సర్పంచ్ అనే పదానికి అసలు అర్థం 'సేవకుడు.**

గ్రామ ప్రజలపై అధికార దర్పం ప్రదర్శించే పాలకుడు కాదు. ప్రజల అవసరాలు తీర్చే ప్రతినిధి. కానీ, వాస్తవంలో కొన్నిపంచాయతీలలో సర్పంచ్, గుమస్తా, సిబ్బంది ప్రజల పట్ల మెహర్బానీ చేస్తున్నట్టు ప్రవర్తిస్తూ, హక్కులను అను గ్రహాలుగా చూపించే ధోరణి కనిపిస్తోంది.ఈ దృష్టి కోణం మారకపోతే గ్రామ పాలన ప్రజాస్వామ్యంగా కాక, పెత్తనంగా మారిపోతుంది.దీనికి చెక్ పెట్టాల్సిన బాధ్యత కూడా ప్రజలదే. ముఖ్యంగా యువత, మహిళల పాత్ర పంచాయతీ ఎన్నికలలో కీలకం. చదువుకున్న యువత గ్రామ వ్యవహారాలకు దూరంగా ఉండటం వల్ల గ్రామ రాజకీయాలు కొన్నేళ్లుగా కొన్ని వర్గాల చేతులలోనే చిక్కుకున్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి కొంతవరకు మారింది. గ్రామాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు కాదు. అవి ఎవరికి ఎలా చేరుతున్నాయన్నదే అసలు ప్రశ్న. మహిళా రిజర్వేషన్ సం ఖ్యలకే పరిమితం కాకుండా, నిజమైన నిర్ణయాధికారంగా మారినప్పుడే గ్రామ స్వరాజ్యం అర్థవంతమవుతుంది.

**పారదర్శక పాలనకు బాటలు**

అయితే, గ్రామ పంచాయతీలలో అధికార విభజన, ఆర్థిక స్వయం సమృద్ధి ఇంకా పూర్తిగా బలపడలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. పంచాయ తీలకు కేటాయించిన నిధులు సమయా నికి విడుదల కాకపోవడం,స్థానిక నిర్ణయాల మీద రాజకీయ జోక్యం పెరగడం కరారణంగా కొన్ని పంచాయ తీలలో పరిపాలన కుంటుపడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికలలో ప్రజలు ఎంచుకునే ప్రతినిధులు ఈ సమస్యలపై ఎంత బాధ్యతతో నిలబడతారన్నదే కీలకమైన అంశం. ఇంకో ముఖ్య అంశం ఏమిటంటే, ఎన్నికల సమయంలో మాత్రమే కాదు. ఎన్ని కల తర్వాత కూడా ప్రజలు పంచాయతీ పాలనను ప్రశ్నిం చే సామర్థ్యాన్ని పెంచుకోవడం. సర్పంచ్ గెలిచిన తర్వాత ప్రజల మధ్య కనిపించకపోవడం, సమావేశాలు జరపక పోవడం వంటి పరిణామాలు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. ఓటు హక్కుతో పాటు ప్రశ్నించే హక్కు కూడా ప్రజాస్వా మ్యానికి మౌలిక శక్తి అన్న అవగాహన గ్రామాలలో, ప్రజ లలో బలపడాల్సిన అవసరం ఉంది. గ్రామాభివృద్ధి భౌతిక సౌకర్యాలకే పరిమితం కాకుండా సామాజిక న్యాయం,పర స్పర గౌరవం, సహకారం వంటి విలువలపైనా ఆధారపడి ఉంటుంది. దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలు పంచాయతీ నిర్ణయాలలో భాగస్వాములు అయ్యే వాతావరణం ఏర్పడినప్పుడే గ్రామా లలో నిజమైన శాంతి. సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఎన్నికలు అలాంటి పారదర్శక పాలనకు బాటలు వేయ గలవా అన్నదే ప్రజల ముందున్న అసలు పరీక్ష.

**మన ముందొక ప్రాథమిక ప్రశ్న**

రాష్ట్రంలో ఈ 11, 14, 17 తేదీలలో మూడు విడతలుగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు మన ముందొక ప్రాథమిక ప్రశ్నను నిలుపుతున్నాయి. మనకు కావలసిన సర్పంచ్ ఎటువంటి వాడు? మాటలతో ఆకట్టుకుని, ఉత్తు త్తి అభివృద్ధి హామీలతో సరిపెట్టే నాయకుడా! లేక ప్రజల నమ్మకాన్ని నిజాయితీతో గెలుచుకుని ఆ గ్రామాన్ని అభి వృద్ధి దిశగానే నడిపించే సమర్థుడా? ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోబడి వేసే ఓటు ప్రజాస్వామ్యానికి ఉపకరించదు. రేపటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, స్పష్టమైన ఆలోచనతో మనం తీసుకునే నిర్ణయమే గ్రామ భవిష్యత్తును నిర్దేశిస్తుం ది. ఈ విషయం ప్రతి ఓటరు మనస్సులోనూ బలంగా నిల వాల్సిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు, గె లుపు, ఓటములను నిర్ణయించడానికి ఉపకరించే సాధనం కాదు. ప్రజలు తమ గ్రామాన్ని ఎలా చూడాలనుకుంటున్నా రో చెప్పే ప్రజాస్వామ్య ప్రతిబింబం.ఆ ప్రతిబింబంలో నిబద్ధత,నిజాయితీ, జవాబుదారీతనం,సామాజిక సమానత్వ బాధ్యత కనిపించినప్పుడే తెలంగాణ గ్రామాలు నిజంగా బలపడతాయి. ఈ ఎన్నికలు ఆ దిశగా ముందుకు అడుగు వేసే అవకాశాన్ని ప్రజల చేతులలో పెడుతున్నాయి.దీన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే గ్రామాలు బాగుపడ తాయి,ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది.

**-(సర్పంచ్ ఎన్నికల సందర్భంగా.. ప్రత్యేక వ్యాసం..)**
**మహమ్మద్ రఫీ**
**జర్నలిస్ట్**

## సమద్ నవాబ్ ఆశయ సాధన కోసం

# ఖాజీపూర్ వక్ఫ్ భూమి ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలి

**-అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన వక్ఫ్ భూమిపై ప్రభుత్వంలో ఎందుకు చలనం రావడం లేదు**

**-వక్ఫ్ భూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకుంటేనే సమద్ నవాబ్‌కు అసలైన నివాళి**

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పలువురు మైనార్టీల విజ్ఞప్తి**

ఖాజీపూర్ వక్ఫ్ భూమి సాధన యుద్ధంలో కాంగ్రెస్ నేత దివంగత సమద్ నవాబ్ అలుపెరగని పోరాటం చేస్తూ కన్నుమూశారని, ఆయన ఆశయ సాధన కోసం, ఎమ్మెల్యే ఆధీనంలో ఉన్న 55ఎకరాల ఖాజీపూర్ వక్ఫ్ భూమిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనపరుచు కోవాలని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్యలకు ఎందుకు ఉపక్రమించడం లేదని, సమద్ నవాబ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి పలువురు మైనార్టీలు తీసుకెళ్లారు. ఖాజీపూర్ వక్ఫ్ బోర్డ్ భూమి ప్రభుత్వం స్వాధీన పరచుకోవడమే సమద్ నవాబ్ కు అసలైన నివాళి అని చెప్పారు. రేకుర్తిలో వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్ లను నిలిపివేసిన జిల్లా అధికార యంత్రాంగం, ఖాజీపూర్ ఓ ప్రజా ప్రతినిధి ఆధీనంలో ఉన్న వక్ఫ్ భూమి తమదేనని వక్ఫ్ బోర్డు, కలెక్టర్కు లేఖ ఇచ్చినప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సాధించకపోవడం సరికాదన్నారు. వక్ఫ్ భూమిని కబ్జా చేసినోళ్లు రాజకీయ పరంగా పెద్ద హోదాల్లో ఉంటే, జిల్లా అధికార యంత్రాంగం కానీ, ప్రభుత్వాలు కానీ అటువంటి వారి జోలికి వెళ్లవని అర్థం చేసుకోవచ్చా అని పేర్కొన్నారు. తన తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కంకన బద్ధుడై నిబద్ధతతో పనిచేసిన సమద్ నవాబ్ కు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వకపోవడం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండేళ్లయిన ఎటువంటి నాయకులకు గుర్తింపు లభించకపోవడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశాడు. కనీసం సమద్ నవాబ్ కుమారుల కైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశాడు. పై అంశాలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు.

## బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 11 :** సర్పంచ్ ఎన్నికల ముందు బీజేపీ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. గురువారం వీణవంక మండలం లోని నరసింహులపల్లి గ్రామ బీజేపీ పార్టీ నాయకులు ఎరబాటి మధాజీ తో పాటు పలువురు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..హుజురాబాద్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాచపల్లి సంపత్, ఉప అధ్యక్షులు నాగయ్యా,గుండె శ్రీనివాస్, గంధం సమ్మయ్య, అంబరగోండ అనిల్, వంతడుపుల ఓదెలు, వంతడుపుల ప్రశాంత్, నేలవేణి కుమార్,గొల్లపల్లి బుచ్చి పాపయ్య,రవణవేణి నాగయ్య ,కోమల్ రెడ్డి చిన్ని తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపోలో డయాగ్నొస్టిక్ ఉచిత వైద్య పరీక్షలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** అయ్యప్ప స్వామి ఆలయం లో స్వాములకు అపోలో డయాగ్నొస్టిక్ మంకమ్మతోట వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రొప్రైటర్ బుర్ర తిలన్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు వారి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని షుగర్,కొలస్ట్రాల్,థైరాయిడ్, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది.దీనికి పూర్తి స్థాయిలో అయ్యప్ప స్వాములు పాల్గొని వినియోగించుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నం ప్రకాష్,పర్వతం మల్లేశం,గొంటి లక్ష్మణ్, శ్రీనివాస్, సత్యనారాయణ,మాదాసు సంజీవ్, యశ్వద రమణ చారి,దూనపాటి సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా విద్యుత్ సిబ్బంది



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** స్దానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదర్,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండ, యామపుర్,ఫకిర్ కోండపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండీ, కోమటికోండపుర్,వర్షకోండ,డబ్బ,ఎర్రపూర్,ఇబ్రహింపట్నం,అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని పోలింగ్ కేంద్రల అయా గ్రామలకు చెందిన విధ్యత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండీ పోలింగ్ కేంద్రలలో ఎప్పటికప్పుడు కరెంటు పరిశిలిస్తు విధులు నిర్వహించారు.

### గ్రామాభివృద్ధికి పాటుపడే వారిని

# సర్పంచ్,వార్డు సభ్యులుగా గెలిపించండి

**-సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం,గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే సీపీఐ మద్దతుతో సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న వారందరిని గెలిపిం చాలని సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.గురువారం చిగురుమామిడి మండలం రేకొండ, చిగురుమామిడి,సుందరగిరి గ్రామాలల్లో సీపీఐ మద్దత్ తో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డు సభ్యుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లో చాడ వెంకటరెడ్డి ప్రచారం నిర్వహించారు.చిగురు మామిడిలో కుండలు చేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన వారి పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,విధులు,నిధులు ఉన్నాయని వాటిని దుర్వినియోగం చేయకుండా గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని అన్నారు.గత కొంత కాలంగా ఎన్నికలు జరగకపోవడం మూలంగా కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులు దాదాపుగా 4వేలకోట్ల రూపాయలు నిలిచిపోయాయన్నారు.ఎన్నికలప్పుడు ఎన్నో వాగ్దానాలు చేస్తూ,గెలిచిన తర్వాత అవి మరిచిపోయే వారున్నారని,నిత్యం కార్మిక,కర్షక, ప్రజా సంక్షేమ, సమస్యల పరిష్కారం కోసం పోరాడేవారు,గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వస్తున్న సిపిఐ మద్దతు దారులైన సర్పంచ్,వార్డు సభ్యులను గెలిపించాలని ఓటర్లను చాడ వెంకటరెడ్డి కోరారు.ప్రచార కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మీ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ ,చాడ శ్రీధర్ రెడ్డి,బోయిని పటేల్, మావురపు రాజు, ముద్రకొల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై అభ్యర్థులకు అవగాహన

**-ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరుపుకోవాలి**

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 11 :** వీణవంక మండల కేంద్రంలోనీ ఓ ఫంక్షన్ హాల్ లో మండలంలోని సర్పంచ్,వార్డ్ మెంబర్ల గా బరిలో ఉన్న అభ్యర్థులకు గురువారం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పలు సూచనలు ఎలక్షన్ అబ్జర్వర్,ఎంపీడీవో శ్రీధర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అభ్యర్థులు ఖర్చుల బ్యాంక్ ఖాతాలో వివరాలు ఉండాలి. ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్ పెట్టిన మాట్లాడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ పోలీసులు తెలిపారు. ఓటింగ్ రోజు ఎవరు ఆటో పెట్టి ఓటర్లను ప్రలోభాలు పెట్టొద్దు సూచించారు. ఐదు కన్నా ఎక్కువ మందితో ప్రచారం చేయాలనుకుంటే పోలీస్ స్టేషన్లో , తాసిల్దార్ ఆఫీస్ లో పర్మిషన్ తీసుకోవాలి.పర్మిషన్ లేకుండా ఎక్కువ మంది తో ప్రచారం చేస్తే ఎలక్షన్ కోడ్ ఉన్నందున కేసులు నమోదు చేయడం జరుగుతుందని



అభ్యర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనుపమ, ఎస్ఐ ఆవుల తిరుపతి,అభ్యర్థులు పాల్గొన్నారు.

# కేంద్రాల వద్ద పంచాయతీ సిబ్బంది సేవలు







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** స్థానిక ఎన్నికలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండీ, కోమటికోండపుర్, వర్షకోండ, డబ్బ,ఎర్రపూర్, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని పోలింగ్ కేంద్రల వద్ద గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులను ట్రై సైకిల్ పైన తీసుకొని వెళ్లి ఓటు



వేయించారు. ఓటర్లు సెల్ ఫోన్లు



తెచ్చుకోవడంతో వారికి ప్రత్యేక బుట్టలోఉంచి వాటిని సురక్షితంగా ఉంచి ఓటర్లకు తిరిగి అందించారు. ఓటరులకు సహాయం చేస్తు ఓటు హక్కు వినియోగించు కునేందుకు సహకరించారు.

### ఏసిటిఓలకు

# గజిటెడ్ హెూదా కల్పించండి



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 11 :** రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హెూదా కల్పించాలని 20 17 సంవత్సరంలో అప్పటి రెవిన్యూ వాణిజ్య పనుల మరియు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రా కు కలిసి తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి సంఘం పక్షాన రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది అప్పటి నుండి దాదాపు 8 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో వాణిజ్య పన్నులశాఖలో పనిచేస్తున్న ఏ సిటిఓలకు గజిటెడ్ హెూదా కల్పించకపోవడం చాలా విచారకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ ఆవేదన వ్యక్తం చేశారు అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ మొట్టమొదటి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన పిఆర్సి కమిషన్కు లేఖ రాస్తూ ఎసిటిఓ లకు గజిటెడ్ హెూదా ఇవ్వొచ్చా లేదా అని అడగగా అప్పటి పి ఆర్ సి కమిషన్ ఏసిటిఓలకు గజిటెడ్ హెూదా ఇవ్వొచ్చని లేక ఇవ్వటం జరిగింది మళ్లీ ఆర్థిక శాఖలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సీటీఓ లకు గెజిటెడ్ హెూదా ఇచ్చిన ఆర్థిక శాఖ పై భారం ఏమైనా పడుతుందా అని అడగగా ఎలాంటి ఆర్థిక భారం పడదు అని ఆర్థిక శాఖ చెప్పటం జరిగింది మళ్లీ జీడి సర్వీసెస్ కూడా ఏసీటీవో గెజిటెడ్ హెూదా ఇవ్వచ్చని చెప్పడం జరిగింది మళ్లీ ఏమైనా ఇబ్బందులు సర్వీస్ లో ఇబ్బందులు ఏదైనా ఇబ్బందులు వస్తాయా అని లా సెక్షన్కు పంపించిన ఎటువంటి ఇబ్బందులు రావని వారు చెప్పటం జరిగింది ఇలా చెప్పుకుంటా ఫైల్ ను తిప్పటమే జరుగుతుంది కానీ ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవో లకు గజిటెడ్ హెూదా ఇవ్వకపోవడం వలన వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇప్పుడు ఉన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ సీతక్క నాతో పాటు బిజెపి పార్టీ అయిదుగురు ఎమ్మెల్యేలు మజ్లిస్ పార్టీ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇద్దరు ఎమ్మెల్సీ ఒక ఎంపీ కాంగ్రెస్ పార్టీ 27 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎమ్మెల్సీ సీపీఎం పార్టీ శాసనసభ్యుడు బి ఆర్ ఎస్ పార్టీ ఐదుగురు శాసనసభ్యులు మొత్తం దాదాపు 40 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీ శాసనసభ్యులు లేఖలు ఇచ్చిన కూడా ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవో లకు గజిటెడ్ హెూదా దక్కకపోవడం వలన మళ్లీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రెవిన్యూ ఎక్సైజ్ మరియు వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావు లకు కూడా వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు కూడా సంఘం పక్షాన రిప్రజెంటేషన్లు అందించడం జరిగింది. మేము ఎసిటిఓ లకు గజిటెడ్ హెూదా తప్ప వేరే ఎటువంటి ఆర్థిక భారం కు సంబంధించిన విషయం అడగటం లేదని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ తెలియజేశారు మేము ఎసిటిఓ గెజిటెడ్ హెూదా తప్ప ఎటువంటి ఇంక్రిమెంట్లు కానీ ఎటువంటి అడగటం లేదని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తను ఇచ్చిన లేఖలో కూడా తెలియజేశారు. గతంలో ఉన్న సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ సీటిఓ లకు గెజిటెడ్ హెూదా 212 జీవో ద్వారా అక్కడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల క్రితం వారికి గజిటెడ్ హెూదా మంజూరు చేయటం జరిగింది కానీ రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవో లకు గజిటెడ్ హెూదా దక్కకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మన రాష్ట్ర రెవెన్యూ ఎక్సైజ్ మరియు వాణిజ్య పన్నుల శాఖ సెక్రెటరీ రఘునందన్ రావు చొరవ తీసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హెూదా వెంటనే కల్పించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# కేశవపట్నంలో "సర్పంచ్ సాబ్" ఎవరో?

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

కేశవపట్నం మానకొండూర్ నియోజకవర్గంలో మేజర్ గ్రామపంచాయతీ. మండల రాజకీయాలన్నీ ఇక్కడి నుండే నడుస్తాయి. అయితే సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సి జనరల్ అయింది. కాంగ్రెస్ నుండి మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి బండారి తిరుపతి, బి ఆర్ ఎస్ నుండి విద్యుత్తు శాఖలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా హుస్నాబాద్ లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కృష్ణస్వామి చేస్తున్నారు. అలాగే బి ఆర్ ఎస్ నేత కోటి కూడా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుండి బొజ్జ చంద్రమౌళి, బొజ్జ రవి కూడా పోటీలో ఉన్నారు. మొత్తం పది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే పార్టీల మద్దతు విషయంలో





ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గందరగోళం నెలకొంది. అందరు అభ్యర్థులు తమ పార్టీల నేతల ఫోటోలతో ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ 4421 ఓట్లున్నాయి. ఇందులో 2162 పురుషులు కాగా 2259 మహిళలు.

**మరోసారి మాజీ సర్పంచ్ గురి?**

మాజీ సర్పంచ్ బండారి తిరుపతికి అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలున్నాయి. గతంలో ఎంపిటిసిగా కూడా పనిచేసారు. తిరుపతికి రాజకీయంగా ప్రజలను, ఓటర్లను తనవైపు తిప్పుకునే శక్తి సామర్థ్యాలున్నాయి. ఇది ఈసారి వ్యూహం పనిచేస్తుందా? అనేది చర్చనీయాంశమైంది.

**కృష్ణస్వామికి ఆదరణ లభించేనా?**

ఈసారి బి ఆర్ ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న కృష్ణ స్వామి కి రిటైర్డు ఉద్యోగిగా వివాద రహితునిగా పేరుంది. బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఉన్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా అయన అందరి మద్దతు కూడగడుతున్నారు. కేశవపట్నం పంచాయతీకి పేరు తీసుకువస్తానని ప్రజా సమ్యసలు పరిష్కరిస్తానని చెప్తున్నారు. ఇదిలా ఉంటె.. మిగతా అభ్యర్థులు కూడా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కేశవపట్నం సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం ఈ నెల 14 న జరిగే పోలింగ్ లో బయటపడనుంది.

# సిపిఐ నాయకుని పరామర్శించిన చాడ వెంకటరెడ్డి





**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 11 :** జగిత్యాల జిల్లా పెగడ పల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామ సిపిఐ పార్టీ మాజీ సర్పంచ్ సిపిఐ పార్టీ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తల్లి ఇరుగురాల మల్లమ్మ అనారోగ్యంతో గతకొద్ది రోజుల క్రితం నుండి బాధపడుతుండగా విషయం తెలుసుకున్న సీనియర్ నాయకుడు సిపిఐ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కీచులాటపల్లి గ్రామంలోని ఇరుగురాల భూమేశ్వర్ ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఇరుగురాల మల్లమ్మను గురువారం రోజున పరామర్శించి,అనారోగ్యానికి గల కారణాలను భూమేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి సుదర్శన్, జగిత్యాల జిల్లా మాజీ సిపిఐ పార్టీ కార్యదర్శి బోయిని అశోక్, నాయకులు జుట్టు శేఖర్, వేముల మల్లేశం, రామగిరి, రాజశేఖర్, రామగిరి చింటు, జుట్టు సాగర్, జుట్టు ఆకాష్, రామగిరి లచ్చయ్య, మోదుంపల్లి పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సరళిని పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** స్దానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోనిగోదర్,తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండీ,కోమటి కోండపుర్,వర్షకోండ,డబ్బ,ఎర్రపూర్, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని పోలింగ్ కేంద్రల సరళిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా ఎస్పి అశోక్ కుమార్, జిల్లా అధనపు కలెక్టర్ లత,మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పోలింగ్ కేంద్రలను పరిశీలించారు.కేంద్రల వద్ద ఓటరులకు కావలసిన వసతులు తదితర అంశలను పరిశీలించారు.ఓటింగ్ వివరాలను అడీగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ గణేష్, రిటర్నింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు















**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, పక్కిర్ కొండాపూర్, యామపుర్, వేములకుర్తి, ఇబ్రహీంపట్నం, మూలారంపూర్, భర్తిపూర్ ,ఎర్దండీ, కోమటి కొండాపూర్, కేశపూర్, కోజన్ కోత్తుర్, అమ్మకపేట్ ,డబ్బా, ఎర్రపూర్ గ్రామాలలో గురువారం స్ధానిక గ్రామపంచాయతీఎన్నికల సందర్భంగా పలు ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు పలు పార్టీలకు చెందిన ప్రముఖులు,నాయకులు, యువకులు ఆయా గ్రామాలలో తమ ఓటు హక్కును ఉత్సాహం గా వినియోగించుకున్నారు.

# సమద్ నవాబ్ జీవితం ఈతరం కాంగ్రెస్ కార్యకర్తలకు ఆదర్శం

**-కాంగ్రెస్ రాష్ట్ర నేత సమద్ నవాబ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ డిసెంబర్ 11 :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కరీంనగర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ వ్యవస్థాపక కార్యదర్శి,ఇదారా ఎ ఖాదీమానే మిల్లత్ వ్యవస్థాపకుడు అబ్దుల్ సమద్ నవాబ్ ఇటీవలే హఠా న్మరణం చెందగా ఆయన కుటుంబాన్ని గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్సేనీపురా లోని మృతుడి నివాసంలో కుమారులు నవీద్,ఆహాద్,షాహిద్ అఫ్రిది తో పాటు ఆయన సోదరులను వారి కుమారులను పరామర్శించారు. నీతి,నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు నవాబ్ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.క్రమశిక్షణతో తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమద్ నవాబ్ అలుపెరుగని కృషి పోరాటం చేశారన్నారు.ఈతరం కాంగ్రెస్పార్టీ నాయకులకు, కార్యకర్తల కు సమద్ నవాబ్ ఆదర్శమని ఆయన మరణం తనను కలిసివేసిందన్నారు. పోరాట పటిమ,పట్టుదల కలిగిన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో సేవలకు గుర్తింపుగా ఆయన కుటుంబానికి కుమారులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో సమద్ నవాబ్ కుమారులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎ మొహసీన్,రజిత రెడ్డి,లయిఖ్, నేహాల్, సిరాజ్,శబాన తదితరులు పాల్గొన్నారు.



# రాజపల్లిలో.. రాజకీయ వేడి



**-చక్రం తిప్పుతున్న "వార్త మల్లారెడ్డి"**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నిక రాజకీయ వేడిని రాజేస్తోంది. ఇక్కడ 900 ఓట్లు ఉన్నాయి. బి ఆర్ ఎస్ నుండి విశ్రాంత ప్రభుత్వ అధికారి, విశ్రాంత డిప్యూటీ ఈఈ (విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం),వార్త దినపత్రిక కు సుదీర్ఘకాలం పనిచేసిన కట్కూరి మల్లారెడ్డి పోటీ చేస్తున్నారు.గ్రామం లోనే కాకుండా మండలంలో, నియోజక వర్గంలో ఆయనకు పేరు ఉంది. ఇటీవల ఆయన ఉద్యోగ విరమణ అనంతరం గులాబీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉన్నారు. గెలుపు కోసం ఆయన చక్రం తిప్పుతున్నారు. కాంగ్రెస్ నుండి అనుమల్ల సురేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు.ఆయన కూడా విజయం కోసం వ్యూహం రచిస్తున్నారు.బిజెపి నుండి సందీప్ పోటీ చేస్తున్నారు. మల్లారెడ్డి గెలుపు కోసం ఎస్సీ కార్పొరే షన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లు వేయాలని గులాబీపార్టీ మద్దతు ఇస్తున్న మల్లారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు .రాజపల్లి లో జరుగుతున్న పోటీ మండలాన్ని ఆకర్షిస్తోంది.ఆసక్తిని రేపుతోంది.

# కరీంనగర్ పార్లమెంట్‌లో సత్తా చాటిన బీజేపీ

**-40కిపైగా స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు**

**-గత పంచాయతీ ఎన్నికల్లో పార్లమెంట్ మొత్తం పోటీ చేసినా 21 స్థానాలకే పరిమితం**

**-ఈసారి తొలిదశలోనే 40 స్థానాలకుపైగా కైవసం చేసుకున్న కమలనాథులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. గత పంచాయతీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని మొత్తం 800లకు పై చిలుకు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిస్తే.... కేవలం 22 స్థానాల్లో మాత్రమే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. కానీ ఈసారి మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ ఆధ్వర్యంలో తొలి దశ ఎన్నికల్లోనే 40కిపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయ కేతనం ఎగరేయడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిదశ ఎన్నికల్లో 160 స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు. అందులో నాలుగో వంతుకుపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం విశేషం.తొలిదశ ఎన్నికల్లో గెలిచిన మరో 10 మందికి ఇండిపెండింట్ అభ్యర్థులు సైతం బండి సంజయ్ సమక్షంలో బీజేపీ గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ నేతలతో, బండి సంజయ్ తో మంతనాలు జరుపుతున్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని ఇండిపెండెంట్ అభ్యర్థులు చెబుతున్నారు. పైగా బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతన్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడిన అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందని వారు భావిస్తున్నారు. బండి సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరితేనే తమ గ్రామాలకు ప్రయోజనం ఉంటుందని భావిస్తున్న పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈ మేరకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.పార్టీ గుర్తుల్లేకుండా ఎన్నికలు జరుగుతుండటంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేయలేదు. కానీ బీజేప పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో నిరంతరం టచ్ లో ఉన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని వారికి వివరిస్తూ... అప్రమత్తం చేస్తూ వచ్చారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పోల్ మేనేజ్మెంట్ పై పలు సూచనలు చేశారు. చివరి నిమిషం వరకు అభ్యర్థుల పరిస్థితిపై ఆరా తీస్తూనే గెలుపు తీరానికి చేర్చడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవడం గమనార్హం. వాస్తవానికి తొలి దశ ఎన్నికల్లో 30 స్థానాల్లో మాత్రమే విజయం సాధిస్తామని బీజేపీ నేతలు అంచనా వేశారు. 2, 3 దశ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ధీటుగా స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని భావించారు. కానీ తొలిదశలోనే అనుకున్నదానికంటే ఎక్కువ సీట్లు రావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.



ప్రజా ప్రభుత్వంపై

# ప్రజలు ప్రేమ కురిపించారు

**-సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టారు**

**-గ్రామాల అభివృద్ధి మీద కొత్త పాలకవర్గం దృష్టి పెట్టాలి**

**-సుడా తరపున అభివృద్ధి పనులు చేపడుతా.. అభివృద్ధికి సహకరిస్తా**

**-సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 11 :** రెండేళ్ల రేవంత్ రెడ్డి సర్కారుపై గ్రామీణ ప్రజలు ప్రేమ కురిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కొత్త పాలకవర్గం గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన శు



భాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్త పాలకవర్గాల అభిప్రాయాల మేరకు సుడా తరపున అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు, గ్రీనరీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలోనే వివిధ గ్రామాల్లో పర్యటించి కొత్త పాలకవర్గం ఇచ్చే ప్రతిపాదనలు స్వీకరించి నిధులు కేటాయిస్తామని తెలిపారు.. మంత్రుల సహకారంతో పాటు సుడా నిధులతో కొత్తపల్లి, కరీంనగర్ మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు.